క్లుప్తంగా

పెరియార్ రామస్వామి జయంతి

గండీడ్: పెరియార్ రామస్వామి జయంతిని ఆదివారం వెన్నాచేడ్‌లో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలింగమ్మ , సంఘం అధ్యక్షుడు గుర్రాల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ఖలీం, మాజీ ఉపసర్పంచ్ గోవింద్ పాల్గొన్నారు.

13 మందికి పింఛన్ల అందజేత

అడ్డాకుల: కందూర్‌లో 'ఆసరా' మంజూరు కాని 13 మందికి జెడ్పీటీసీ సభ్యుడు ఎన్.రాజశేఖర్‌రెడ్డి తన సొంత డబ్బులతో పింఛన్లను అందజేయించారు. రూ.26వేలను పంపించడంతో వాటిని స్థానిక నాయకులు ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాజశేఖర్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ శ్రీకాంత్, దేవస్థానం చైర్మన్ రమేష్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, చల్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

మోదీ జన్మదిన వేడుకలు

భూత్పూర్: పట్టణంలోని చౌరస్తాలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రవీందర్, జిల్లా నాయకుడు హరినాథ్ గౌడ్, రూరల్ అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.
నవాబుపేట: మండల కేంద్రంలో నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, శివ, యాదయ్య, శ్రీనివాస్, బాలు ఉన్నారు.
గండీడ్: మండల కేంద్రంలో అధ్యక్షుడు ప్రభు నాయక్, మాజీ అధ్యక్షుడు మహిపాల్‌గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి పాల్గొన్నారు.
దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు అంజన్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, కిసాన్ మోర్చా కార్యదర్శి జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
అడ్డాకుల: కందూర్‌లో ఆదివారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.

కరపత్రాల విడుదల

దేవరకద్ర: ఎస్సీ వర్గీకరణ కోసం చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు టీఎమ్ఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొబ్బలి ఆంజనేయులు తెలిపారు. ఆదివారం దేవరకద్రలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 21, 22 తేదీల్లో జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, జగన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్ నాయకులు దేవరాజు, సుధాకర్, నాగేందర్, సాంబ పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకవరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకేపోవు రాములు, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సువార్తమ్మ నాయకులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం కేసు నమోదు

భూత్పూర్ : మండలంలోని ఓ గ్రామంలో యువతి రెండు రోజుల క్రితం నుంచి కన్పించకుండా పోయిందని ఆదివారం ఆమె తండ్రి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు ఈ నెల 14 రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి నిత్యం మాదిరిగా యువతి ఇంట్లో నిద్రపోయింది. కాగా 15న ఉదయం 6 గంటలకు కుటుంబసభ్యులు నిద్రలేచి చూడగా ఆమె కన్పించలేదు. దీంతో గ్రామంలోనూ, బంధువుల వద్ద వెతికారు. కానీ ఆచూకీ లభించలేదు. కాగా తమకు కంచన్‌పల్లికి బాల్‌రాజ్‌పై అనుమానం ఉందని యువతి తండ్రి ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ వివరించారు.

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

జడ్చర్ల టౌన్: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ పాల్గొని ప్రసంగించారు. రాజకీయ లబ్ధికోసం బీజేపి చరిత్రను వక్రీకరిస్తుందని అన్నారు. వాస్తవానికి మట్టి మనుషులు భూమికోసం, భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన పోరాటంతో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సాహెబుల్లాఖాన్‌ల ఆత్మార్పణ కారణంగా 3వేల గ్రామాలు స్వరాజ్యాలుగా ఏర్పడ్డాయన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు జగన్, సాయిలు, యాదయ్య, ప్రభావతి, సరోజ, జంగమ్మ పాల్గొన్నారు.

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబ్‌నగర్ రూరల్: అఖిల భారత యాదవ మహాసభ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ శాంతయ్య యాదవ్, ముడా డైరెక్టర్ సాయిల్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

'పాలమూరు'తో సస్యశ్యామలం


చిన్నచింతకుంటలో అభిషేకంలో పాల్గొన్న భక్తులు


అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

నవాబుపేట: పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో జిల్లా సస్యశ్యామలం అవుతుందని నాయకులు అన్నారు. ప్రారంభ కార్యక్రమం వద్ద నుంచి తెచ్చిన నీటితో దేవాలయాల్లో ఆదివారం అభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.
భూత్పూర్: అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం శివాలయంలో కృష్ణా జలాలతో శివుడికి జలాభిషేకం చేశారు. భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, గ్రామాలల్లో సర్పంచులు కార్యక్రమాలు నిర్వహించారు.
చిన్నచింతకుంట: గ్రామంలోని ఆలయాల్లో అభిషేకం చేశారు. ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.
అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని గ్రామాల్లో ఆదివారం కృష్ణా జలాలతో దేవాలయాల్లో పూజలు చేసి దేవుడి విగ్రహాల పాదాలను కడిగారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ పాల్గొన్నారు.
గండేడ్/మహమ్మదాబాద్: గండేడ్, మహమ్మదాబాద్ మండలాల్లో కృష్ణానీటితో దేవాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్ నాయకులు పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు చేరిన కృష్ణా జలాలు

అడ్డాకుల: మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు ఆదివారం నుంచి కృష్ణా జలాలు వచ్చి చేరుతున్నాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా చెరువు వరకు కాల్వను ఏర్పాటు చేశారు. కానీ గండ్లు వేయడంతో పెద్ద చెరువుకు రావడం ఆలస్యమైంది. శనివారం గండిని పూడ్చి వేయడంతో నీళ్లు వచ్చి చేరుతున్నాయి. సాయంత్రం చెరువు వద్ద నీళ్లకు పూజలు చేసి పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి తెచ్చిన కృష్ణా జలాలను చెరువులో కలిపారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్ తదితరులు ఉన్నారు.
మహబూబ్‌నగర్ రూరల్: పాలమూరు రైతుల గోస తీరే సమయం వచ్చిందని, కరువు నేలను కృష్ణమ్మ తడిపే శుభ గడియలు సమీపించాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం కోడూర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ దృఢ సంకల్పంతో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సాకారమైందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు పాలమూరు ప్రాజెక్టు ప్రారంభోత్సవంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

ఆశయాలు బీజేపీతోనే సాధ్యం



పాలమూరు: సర్దార్ వల్లభాయ్‌పటేల్ సాహసంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పి.చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కార్యాలయ ఆవరణలో ఆదివారం అధ్యక్షుడు వీర బ్రహ్మాచారి జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరుల ఆశయాలు బీజేపీతోనే సాధ్యమన్నారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. నేతలు పద్మజారెడ్డి, బాలరాజు, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.
చిన్నచింతకుంట: మండలంలో బీజేపీ నాయకులు నంబిరాజు తదితరులు పాల్గొన్నారు.
నవాబుపేట: మండల కేంద్రంలో నాయకులు రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.
బాలానగర్: మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ కార్యక్రమం ఆర్ఎస్ఎస్ జడ్చర్ల నియోజవర్గ కార్యదర్శి ఉప్పల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి దర్పల్లి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు బిడ్డలు ఇక్కడే చదవాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు బిడ్డలు జిల్లాలోనే చదివే విధంగా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలో వాగ్దేవీ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం జిల్లాలో ఇప్పటికే మెడికల్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసిందని, తాజాగా ఇంజనీరింగ్ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. గతంలో ఐఐటీ , నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మంత్రి అభినందించారు. మున్సిపల్ చైర్మన్ నర్సిములు, కౌన్సిలర్ రాము, కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, శివకుమార్, బాబుల్‌రెడ్డి, మేగ్యానాయక్ పాల్గొన్నారు.

వికారాబాద్‌లో కలిపే వరకు ఉద్యమం

గండేడ్: మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపేవరకు ఉద్యమించాలని గండేడ్ జేఏసీ అధ్యక్షుడు జంగ్లొ వెంకటయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గండేడ్ సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రధానకార్యదర్శి గాజుల రాములు, ఉపాధ్యక్షులు రఘు, రాములు, సహాయ కార్యదర్శులు నరేందర్, బాలు, సాయి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

నవాబుపేట: దేపల్లికి బీటీరోడ్డు మంజూరు చేయటంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి సన్మానం చేశారు. కొందుర్గు డబుల్ రోడ్డు నుంచి వయా దేపల్లి, కొత్త దేపల్లి గ్రామాల మీదుగా రంగారెడ్డి జిల్లా భీమారం వరకు బీటి రోడ్డు మంజూరు అయినట్లు వివరించారు. దాదాపుగా 6 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 4.98 కోట్లు మంజూరు చేశారని అన్నారు. కాగా త్వరలో ప్రారంభించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివరించారు. మార్కెట్ వైస్ చైర్మన్ చందర్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రఘు, రమేష్, వెంకటేష్, భీమారం ఉపసర్పంచ్ వీరేషం, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): హన్వాడ మండలంలోని సల్లోనిపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆదివారం స్థానిక ఫాంహౌస్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా ఏక్తా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో, రామయ్యబౌలి నాయకుల ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. సింగిల్ విండో చైర్మన్ కృష్ణయ్యగౌడ్, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కో కన్వీనర్‌గా శంకర్‌నాయక్

గండేడ్: బీజేపీ పరిగి అసెంబ్లీ కోకన్వీనర్‌గా శంకర్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నుంచి నియామక పత్రం అందుకున్నారు. మన్సూర్‌పల్లి తండాకు చెందిన శంకర్‌నాయక్ గతంలో ఉమ్మడి మండలానికి పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు.

కాంగ్రెస్‌లోకి యెన్నం



స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి యెన్నంకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మాణిక్‌రావు ఠాక్రే, మాజీ ఎంపీ మల్లురవి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన బురుజు సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు.

సభకు తరలిన నాయకులు

భూత్పూర్: హైదరాబాద్‌లో నిర్వహించిన విజయభేరి సభకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.
గండేడ్: మండలం నుంచి తరలివెళ్లిన వారిలో పార్టీ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా యూత్ నాయకుడు హరీందర్‌రావు, ఎంపీటీసీ బాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.
జడ్చర్ల టౌన్: పట్టణం నుంచి మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.
మహమ్మదాబాద్: మండలం నుంచి వెళ్లిన వారిలో అధ్యక్షుడు కేఎం నారాయణ, టీపీసీసీ కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.
దేవరకద్ర: నియోజకవర్గం నుంచి డీసీసీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ ప్రశాంత్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

చెత్తరహితంగా మార్చాలి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణాన్ని చెత్తరహితంగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు సూచించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ ఫ్రీ ఈవెంట్, ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 (ఐఎస్ఎల్) నిర్వహించారు. పిల్లలమర్రి పర్యాటక ప్రాంతంలో పొడి, తడి చెత్తను సేకరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి క్లాక్‌టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడే 'స్వచ్ఛతా హీ సేవ'పై ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్‌కుమార్, కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: స్వచ్ఛ సర్వేక్షణ్ స్వచ్ఛత లీగ్‌లో భాగంగా ఆదివారం మున్సిపాలిటిలో ర్యాలీ నిర్వహించారు. చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ మహమూద్‌షేక్ ప్రారంభించారు. కౌన్సిలర్ రఘురాంగౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

బాలానగర్: పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బాలానగర్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. అనుమతి లేనిదే విద్యుత్ ఉపయోగించరాదన్నారు. అనుకోని ఘటనలు జరిగితే నిర్వాహకులే బాధ్యులవుతారని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నేడు వినాయక చవితి పర్వదినం


జిల్లాకేంద్రంలో బుజ్జి గణనాథులు


దేవరకద్రలో..


జిల్లాకేంద్రంలో అమ్మకానికి సిద్ధంగా గణనాథులు


గణపతిని తీసుకువెళ్తున్న యువకులు


బాదేపల్లిలో చంద్రయాన్ గణపతి


దేవరకద్రలో గణపతుల కొనుగోలు

సాక్షినెట్‌వర్క్: వినాయక చవితి పండుగను సోమవారం ఘనంగా జరుపుకోనున్నారు. పాలమూరు పట్టణంలో పండుగ వాతావరణం కనిపిస్తోంది. నిర్వాహకులు వినాయక విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. వినాయకులను వాహనాల్లో ఆయా మండపాలకు తరలిస్తున్నారు. దేవరకద్రలో మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయస్వామి ఆలయంలో ఆదివారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా ఈ మట్టి గణపతులను తయారు చేయించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ శివానంద్ తదితరులు పాల్గొన్నారు. నవాబుపేటలో చిన్నారులు మట్టితో చేసిన గణపతులను ఇంటింటికి అందించారు. ఆదివారం మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. బాదేపల్లిలోని వీరశివాజీ నగర్‌లో చంద్రయాన్-3 వినాయకుడిని దాదాపు రూ. 2 లక్షల వ్యయంతో ప్రతిష్ఠిస్తున్నట్లు నిర్వాహకులు రాజు తదితరులు తెలిపారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



మహబూబ్‌నగర్ క్రైం: తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఎస్పీ కె.నరసింహ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీలు మహేష్, రమణారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఏవో రుక్మిణి, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.
దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఎంపీపీ రమాదేవి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓ సీత్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌యాదవ్, శివానంద్, బాల్‌రాజు, కొండ శ్రీనివాస్‌రెడ్డి, చల్మారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డులో చైర్ పర్సన్ విజయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి జయలక్ష్మి, వైస్ చైర్మన్ దశరథరెడ్డి పాల్గొన్నారు.
మహమ్మదాబాద్: మండల కేంద్రంతో పాటు పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. ఎస్ఐ సురేష్ జాతీయ జెండాను ఎగురువేశారు.

విశ్వకర్మకు విశేష పూజలు



నవాబుపేట: విశ్వకర్మ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ పల్లకీసేవ చేపట్టారు. సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, వాసు, శేఖర్‌చారీ, వెంకటయ్య, బోజయ్య, రాఘవేంద్రచారీ పాండు తదితరులు పాల్గొన్నారు.
బాలానగర్: మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు బాలాత్రిపుర సుందరీ దేవి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటచారి, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి, మండల అధ్యక్షుడు మనోహరచారి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
దేవరకద్ర: మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వేడుకలను నిర్వహించారు. విశ్వకర్మ సంఘం నాయకులు బాలస్వామి, రత్నయ్యచారి, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: గంగాపురం రోడ్డులో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జెడ్పీవైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
చిన్నచింతకుంట: మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో విశ్వకర్మ సంఘం జిల్లా నాయకుడు భాస్కరచారి తదితరులు పాల్గొన్నారు.
మహమ్మదాబాద్: మండల కేంద్రంలో వేడుకల్లో మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా, విశ్వకర్మలు జనార్దన్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దూషించడం బాధాకరం

మహబూబ్‌నగర్ రూరల్: చందాపూర్ సర్పంచ్ కవితను కులంపేరుతో దూషించడం, వారిపై దాడి చేయడం బాధాకరమని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన్, ఉపాధ్యక్షుడు హన్మంతు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ

స్టేషన్ మహబూబ్‌నగర్: సీనియర్ సిటిజన్ ఫోరం, తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారంజిల్లా కేంద్రంలోని ఫోరం కార్యాలయంలో ప్రముఖసాహితీవేత్త డాక్టర్ వెల్దండ రఘుమన్న (రఘుమారెడ్డి) సంస్మరణ సభ నిర్వహించారు. జాతీయ కవి డాక్టర్ పొద్దుటూరు ఎల్లారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతి రావు, రావూరి వనజ, జి.శాంతారెడ్డి, ఎ.రాజసింహుడు, ప్రభులింగం శాస్త్రి పాల్గొన్నారు.

రిపోర్టును బహిర్గతం చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: సుందర్‌లాల్ పట్వ కమిషన్ సమర్పించిన రిపోర్టును బహిర్గతం చేయాలని పలువురు ముస్లిం నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ముస్లిం సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. నైజాం స్టేట్‌ను దేశంలో కలిపిన సమయంలో భారత సైన్యాలు జరిపిన దాడిలో లక్షలాది మంది అమాయక ముస్లింలు ఊచకోతకు గురయ్యారని విస్మరించడం తగదన్నారు. రిపోర్టును కేంద్ర ప్రభుత్వం బహిర్గతం చేసే విధంగా సీఎం కేసీఆర్ శాసనసభలో ప్రవేశపెట్టాలని కోరుతూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. ముస్లిం లీగ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ రవూఫ్, రాష్ట్ర నాయకుడు మిర్జా ఖుద్దూస్ బేగ్, ఎంఆర్‌జేఏసీ రాష్ట్ర కన్వీనర్ హనీఫ్ అహ్మద్, టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం. ఖలీల్, ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్, ఈమాన్ కమిటీ అధ్యక్షుడు ఎండి.సలీం, మీర్ షోయబ్‌అలీ పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



మహబూబ్‌నగర్ క్రీడలు: శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ బెల్టులు అందజేసినట్లు తెలిపారు. వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్, శ్రీను పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి తరలిన ముస్లింలు

స్టేషన్ మహబూబ్‌నగర్: మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరానికి జిల్లాకేంద్రం నుంచి ముస్లింలు తరలివెళ్లారు. సయ్యద్ అఫ్రోజ్‌షా ఖాద్రీ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా బజ్మె కాజ్మియ ఖాద్రీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్‌పాష ఖాద్రీ మాట్లాడుతూ శిబిరంలో దాదాపు జిల్లా కేంద్రం నుంచి 200 మంది పాల్గొన్నట్లు వివరించారు. ఖాజామైనద్దీన్, ఇలియాజ్ ముజాహిద్, సయ్యద్ అబ్దుల్ ఖుద్దూస్, అవేజ్ పాల్గొన్నారు.